Regd No. N 47 / M. 3289

గోలకొండ పత్రిక

సంవత్సరమునకు ౬-౦-౦
ఆరుమాసములకు ౩-౦-౦
విడిపత్రిక ౦-౧-౦

విదేశములకు

సంవత్సరమునకు ౧౪ షిల్లింగులు
ఆరుమాసములకు ౮ „

షరా:— ఆరుమాసముల త క్కువ కాలపు చందాకు పత్రిక [illegible]ంపబడదు.

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురువారములందు వెలువడు జాతీయపత్రిక

సంపుటము ౧౨ } హైద్రాబాదు-దక్కన్ ౮ దై ౧౩౪౭ ఫ. శా.శ. ౧౮౫౯ ఈశ్వరనామ సంవత్సర కార్తీక శు|| ౫ సోమవారము { సంచిక ౫౦

కొలనుపాకలో అరెస్టులు

పురపాలక సంఘోపాధ్యక్షుని ఎన్నిక

నియోజిత సభ్యులు అభ్యర్థిగా నిలువగూడదని తీర్మానింపబడుట

అక్బరుఆలీఖాన్ ఉపాధ్యక్షులుగా ఎన్నుకొనబడిరి

(గోలకొండప్రతినిధి)

హైద్రాబాదు [illegible]

గత బేస్తవారము (౩౦ అజూరు) నాడు రాజకీయ, విద్యాశాఖామాత్యులును, పురపాలక సంఘాధ్యక్షులును అగు నవాబు మెహదీయార్జంగు బహాదురు ఆధిపత్యమున పురపాలక సంఘ సమావేశము జరిగి, తీవ్ర వాదోపవాదములతరువాత, మౌల్వీ మీరుఅక్బరుఆలీఖాన్ సా|| వారల్లా సంఘోపాధ్యక్షులుగా బహుజన సమ్మతి ప్రకారం ఎన్నుకొనబడిరి.

సమావేశమును ప్రారంభించుచు అధ్యక్షులు, పురపాలకసంఘ శాసనరీత్యా ఉపాధ్యక్షుని యొన్నిక ఈనెలలోనే పరిపూర్తి కావలసియున్నది. కావున వివాదములను మించక ఎన్నికలు పరిపూర్తియగునని ఆశించిరి.

సుల్తానుల్ముల్క్ పాయెగా ప్రతినిధి యగు మౌల్వీ అబ్దుల్ అజీజ సా||, జేటీరకు [illegible]

[illegible]

సరిహద్దు గాంధి

[illegible]

సరిహద్దు గాంధి యని పిలువబడు ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్ గారికి పురపాలకసంఘము, బార్ అసోసియేషన్ పక్షమునుండి స్వాగతపత్రము లొసగబడినవి. ప్రజలచే వీరికి అనుసంధర్భములు [illegible] గౌరవింపబడుట సంతోషావహము.

వాటలందము, స్థానికపరిస్థితుల, పురపాలకసభ్యుల జిల్లాసంఘ సభ్యులచే [illegible]

[illegible]

మధిర, ఖమ్మం పైరుల స్థితి

[illegible]

౪౫౩ గష్తీఉల్లంఘన నేరారోపణ

*

ఆంధ్ర ప్రచారకునిపై అభియోగములు

అవ్వలుతాలుకాధికారి అనుమతి బడయలేదను ఆక్షేపణ

("గోలకొండ" ప్రత్యేక ప్రతినిధి)

నిజామాబాదు: దై ౩.

నిజామాబాదు తాలూకా మేజిస్ట్రేటులగు ఎం. హనుమంతరావు ఎం. ఏ., ఏచ్. సి. ఎస్. గారి సమక్షమున నేడు ఉదయము ౯ గంటలకు ఆంధ్రోద్యమప్రచారకులగు మంత్రిప్రగడ వేంకటేశ్వరరావు, ఆర్యసమాజ ప్రచారకులగు వి. స్వామిగారలపై ౧౩౩౭ ఫ. దై ౧౭ వ తేది ౪౫౩ గష్తీ (ఒహిరంగసభల సమావేశమును గురించినది) నిఉల్లంఘించిరను ఆరోపణ విచారణప్రారంభమైనది. న్యాయస్థానావరణ యంతయు స్థానిక ప్రముఖులచేతను, విద్యార్థులచేతను క్రిక్కిరిసియుండెను.

ప్రభుత్వపక్షమున శ్రీనారాయణరెడ్డి గారును, ౧ వ నిందితులగు వేంకటేశ్వరరావు పక్షము శ్రీకొండా వేంకటరంగారెడ్డి, [illegible] రామచంద్రరావు [illegible]

[illegible]

అను డి. వి. స్వామిన్ [illegible] చాలాన్ చేయబడినది..."అని [illegible] సా|| వ్రాసెను.

నేడు విచారణ ప్రారంభముకాగానే ప్రభుత్వ న్యాయవాదులగు నారాయణరెడ్డిగారు పోలీసు అమీన్ [illegible] సాక్ష్యము [illegible] [illegible] న్యాయవాదులగు కొండా వేంకటరంగారెడ్డి గారు అమీను సా|| పై ఆడ్డుసవాళ్లు చేసిరి. అడ్డుసవాళ్లకు ప్రత్యుత్తరమొసగుచు అమీను సా|| "మంత్రిప్రగడ వేంకటేశ్వరరావు ఉపన్యాసముల లో సారా, కల్లు త్రాగకూడదు, మాంసమును తినకూడదు, జీవహింస చేయకూడదు అని చెప్పెను. ఆతని ఉపన్యాసము నందింతకు తప్పమరియేమియు లేదు ఆరోగ్యమునుగూర్చి మాత్రము చెప్పెను. ఆతని ఉపన్యాసములను నేను, పాటలను వింటిని. వేంకటేశ్వరరావు తన ఉపన్యాసములలో కల్లు, సారాయిలో క్రిములుండును కావున త్రాగకూడదని చెప్పెను. [illegible]

[illegible]

అమీను సా|| [illegible] ప్రదర్శనమునకు, వేంకటేశ్వరరావు ఉపన్యాసమునకు పోల్చుచు "గారడివాడు తన ప్రదర్శనము ప్రారంభించుట తోడనే జనులు గుమిగూడి ప్రదర్శనము అంతమగుటతోడనే చెల్లా చెదరైనట్లు, వేంకటేశ్వరరావు తన యుపన్యాసము ప్రసరింప జేయుటతోడనే జనులు గుమిగూడి, దీపమును ఎత్తివేయుటతోనే జనులు చెల్లా చెదరయ్యెదరు" అని పలికెను.

మద్య ప్రపత్తుగూర్చిన యుపన్యాస స్వరూపమును వివరించుచు అమీను సా|| "ఈ విషయమున ప్రదర్శించెడి సూక్ష్మము నేను చూచియున్నాను. కల్లులో నుండెడి క్రిములు ప్రదర్శింపబడినవి. సారా, కల్లులో క్రిములున్నట్లు వేంకటేశ్వరరావు ఉపన్యాసమునందు తెలిపెను. ఇంతకన్న మరేమియు చేయలేదు" అని తెలిపెను.

అమీన్ సా|| [illegible] "నగరములో మద్యపాన నిషేధమును గూర్చి [illegible]

[illegible]

మహాత్ముని ఆరోగ్య వివరములు

[illegible]

కడపటి వార్తలు

కొలిపాకలో అరెస్టులు

(టెలిఫోన్ వార్త)

ఆలేరు: దై ౪.

నల్లగొండ పోలీసు మదద్గారు [illegible] సా|| [illegible] ప్రత్యేక రక్షక దళముతో [illegible] [illegible]

[illegible]

(ఉదయము ౧౧ గంటలకు [illegible])

ఆలేరు దై ౪.

కొలనుపాకలో [illegible]

[illegible]

(ఉదయము ౧౨ గంటలకు)

[illegible]

అజ్ఞాత వీరుడు

కథకుడు:

* లియోనిడ్ ఆండ్రేవ్

(1871——1919)

ఆండ్రేవ్ సుప్రసిద్ధ రష్యన్ కథకుడు. జననం 1871. మరణం 1919. జీవిత ప్రథమ సోపానంలో ఈతను న్యాయవాదివృత్తి అవలంభించాడు. తరువాత ఆ అన్యాయానికి వెరిచి 1900 లో రచయితగా మారాడు.

Andreyev గురించి Serge Persky అనే విమర్శకుడు ఇలా చెప్పాడు.

"The grey tones of Chekow have, in Andreyev, become black; his rather sad humour has been transformed into tragic irony; his subtle impressionability into morbid sensibility."

ఆండ్రేవ్, Chekove "ఆధ్యాత్మిక పుత్రుడి"గా రష్యాలో ప్రతీతి.

— భాస్కరభట్ల.

భాస్కరభట్లవారి అనువాదం

...కను ఆ బాలకుడు కుండేలు పూరిం, సిగ్గా, బిడియము రెరుగని వృషభం ఒక్కొ ఆతనిలో వున్నాయి.

విధి అనూయా ద్వేషాలతో పోలకనగా ...న్ని మా వల్ల దుస్తులవరుసలో చేర్చింది. ...మంతా ఓచ్చివాళ్లకి మల్లే గొల్లున నవ్వాము. ...ను, నిజంగా కొన్ని అపంగతమైన పార...ట్లు నవ్వుపుట్టించి, హృదయాల్ని కదిలిస్తా...మరి. మా నవ్వులకీ, మా హేళనలకీ అతని ...ఘ అశ్రుపూరితాలయ్యేవి.

...జీవితాంతంలో నే నెప్పుడూ అంత ... దుఃఖించే మనిషి చూడలేదు. అతను ఏడిస్తే ...చెంపలూ, ఆముక్కూ, ఆపెదిమలూ అన్నీ ...కృతిశృఖులయ్యేవి. మా సైన్యంలో ఏ ఒంద...గో దుఃఖించే సిపాయీలని నే నెరుగను. ...ని బాల్యసుఖానికీ, ఈతని యేమువ్రకీ రెండిం...టే తెగాపుంది. కాళ్ళ అశ్రువులు నిప్పులు ...ల్చి క్రూర దశ్య మృగాలనిసూడా పారద్రో...ి. మనిషిలోని హృదాహ్వాన్ని అభివృద్ధిచేసి ...కళ్ళల్లోని కొంతులనీ కురిపించేవి. ఈటి ...గ్గున్న భూగర్భంలోంచి పొంగిపొరలే ...లాగ కిమల్లె ఆ అశ్రువులు చిన్నచిన్న మాన...లోపాలని తుడిచేసి, విషాద భూయిష్ఠమైన ...ప్రమాణ్యాలు, సామ్రాజ్యాలనేవారి, పూరేవ్వి... కాని ఈతని యేదుపో—ముక్కూ, ...మహం, చేతిలోని కుండుగుడ్డనిమాత్రం తవ...వంతో తృప్తిపొందేది.

ప్రజాకల్యాణాలను అనుభవిస్తూ ప్రౌఢసమా...ం ఈతను విముక్తికోసం అధికారుల్ని వేధిం...చుకునేవాడు. తాను అమాయకుణ్ణనీ, జీవితం...లో యేనేరమూ చేసి ఎరగనని పరిపరివిధాల...గార్ని నివేదించుకున్నాడు. తన యౌవ్వనంపట్ల ...గాలికసించి తనకు ముక్తిప్రసాదిస్తే, తను ఆ...ాంతం జీవితంలో నేవారాలకీ, పొగడ్తలకీ ...ప్పు చెప్పుదూ పోను మెదపననికూడా చెప్పి...చూడు, కాని లాభంలేకపోయింది.

విఫలకలకి జవాబుగా అధికారులు మాకు ...వెళ్లేసే కెదుపుబ్బనవ్వు "దౌర్భాగ్యపు చిన్న ...పంది"అని అతన్ని హెచ్చరించేవాళ్ళు "ఏయ్, ...చిన్నపంది"నికూడా కూకలేసేవాళ్ళు.

మాతృదేశానికి వెళ్ళటమంటే అతనికి చా...లా ఆసక్తిగా వుండేది. అధికారులు ఎప్పుడూ ...సైన్యంలోని యితర సిపాయీలని అడుగూ, ...ఇక్కడ లోపుంచటంకోసం "అచిన్నపంది"భయ ...పెట్టుకు పీడించేవాళ్ళు.

పాపం. అతను మా సైన్యపు ప్రతి చిన్నపిలు ...ప్రకోపానికల్లా వెళ్లిలా సిద్ధంగా వుండేవాడు. ...కొండుటిలివాన్ని ధరించలేక అతను అప్పుడప్పు...డూ శిబిరంలోకి పోతూ వుండేవాడు. మే ...మంతా సాధారణంగా గంభీరంగావుండి, హే...ళనలకెప్పు అతనితో యెక్కువసార్యం కలి...గిరమని నేవాళ్ళం కాము. ఆతనువొచ్చి అప్పు, ...తమస్కారం కలపేస్తూ అప్యాయంగా మమ్మల్ని ...పలకరిస్తే "జాగర్త! సైనాళ్ళు వింటారు" అని ...మాత్రం హెచ్చరించి అతన్ని యేడిపించే...వాళ్ళం.

ఈ వాక్యం ఉచ్చరించటంతో నే మనిషి/కూ...డ్పుష్ప బాదల్లాలేచి వేదుగా పిల్లికుమల్లె నాలు...గుమూలలు కలియచూచేవాడు. ఆ కళ్ళల్లోని, ...భయంకా, బెదురూచూచి, తెచ్చిపెట్టుకున్న ...మా గాంభీర్యానికి తిలాంజలియిచ్చి, నవ్వంటే ...అసలే తెలియని అపహాజమైన గొంతులతో ...శక్యంగా గొల్లుమనేవాళ్ళం. పాపం, మా హే...ళనలకి అతని మనసు చివుక్కుమనేది.

... తిరిగివచ్చి తెల్లటి ముఖం...తో, మెదులుతూవున్న కళ్ళతో మళ్ళీ మమ్మల్ని ...సమీపించి, తాను యింటిదగ్గర చదివిన పుస్త...కాలనిగురించి, తనతల్లి సోదరులనుగురించి, ఆ ...శృపూరిత నయనాలతో, హృదయభారంతో ...రంటడిరపడి మాతో సోదిచెప్పేవాడు.

ఇదంతయు అతనివాలకమూ, విశ్వాస్యమూనూ.

* * *

కేశం కాలుగుమారాలా భోరమైన ...అలుముకుంది. ఈసంగతి తెలియటంతోనే అతన్ని అపరిమితమైన భయం ఆవహించింది. ఆ"చిన్నపంది" మొదలేతిండిపోయి. పోదర సిపాయీలకీ, అధికారులకిదిచెప్పే భావం అతనిది. రహస్యంగా యేమైనా తినటానికి భయపడి అకలిబల్ల మలమలమాడుతూ, ... గుడ్డతో పొత్తుకుంటూ ... పిచ్చిగా తిరుగుతూ వుండేవాడు అతను.

నోహాపారివన్ను "యెంతకాలమని, ఈ ఆకలికి ఓర్వటం"అని అడిగాడు.

"కాలం, అనంతం"అని కటువుగా జవాబు చెప్పాను.

"నీవు రహస్యంగా యేమీ తినవు"

"యింటినించి మన తల్లులేమన్నా పంపిస్తే" అని హేళనంగా జవాబు చెప్పాను.

ఈమాటకి కొంచం కృశ్యపడి, తలపంకించి, దీర్ఘంగా నిట్టూరుస్తూ అతను వెళ్ళిపోయినాడు.

రెండోరోజు వుదయమే మమ్మల్ని సమీపించి, తడిసిన చిలుకకుమల్లె కలకిస్తూ "మీతో సేమకూడా పస్తుపడుకుంటానని" చెప్పాను.

మేమంతా కలసి "నీవొక్కడవే పడుకో" అని ఏకగ్రీవంగా గొల్లుమన్నాము.

మరునాటినుంచీ అతను పస్తుపడుకున్నాడని తెలిసింది. యేమైనా రహస్యంగా తింటున్నాడేమోనని ... పొదట్లో అపార్థం చేసుకోలేకపోయాం. కాని కొన్నిరోజులకి మనిషి ములమల మాడి జబ్బుపడ్డాడని తెలిసింది. దానిని వటిస్తే "పాపం, చిన్నపంది" అని మాత్రం అనగలిగాము.

మనిషికి జబ్బులో కొంచం పిచ్చిసోకింది. ప్రౌఢప్రమాణమూ, తనపుస్తకాల్ని గురించీ, మాతృదేశాన్ని గురించీ, తల్లి సోదరులని గురించీ నానావిధాలుగా జబ్బులో పలవరించేవాడు.

* * *

నోహాపాడు జీవితాంతంలో వున్నాడంటే తెలియని నోహాసిపాయి మాదగ్గరకొచ్చి అతన్ని చూడటానికి కదలమన్నాడు. మేమంతా "సరే" నన్నాము.

అంతాకలిసి జట్టుగా అతని గుడిసెలోకి వెళ్ళాం. మనిషి నీరసంగా నోహా ... చంమీద కృంగిపడివున్నాడు. అవాలిపోయిన మొహాన్ని, అలోతుకళ్ళనీచూచి మా హృదయాలు కదుక్కుపోయినాయి.

మనిషి చనిపోయేందుకు యింకా యెంతో వ్యవధిలేదు.

ఆరిపోయేముందు కృటికొంచరకూ దీపం వొక్కుమ్మడిగా వెలిగినట్టు, ఆ కుప్పబడివున్న పొట్టిచెక్కలోకి అకాటుపాటున చైతన్యం వొచ్చింది. మనిషి కొంచంగా కదిలేవరకు కళరయాకారంగా అతన్ని ఆశాలోచితంగా చుట్టేసుకున్నాం.

రోగి చేతులు మొహం మీదనించి కప్పతొలగించుకున్నాయి.

గంభీరమైన ఆ ప్రశాంత హృదయంలోంచి యేదో భావం బయలుపడటానికై ప్రయత్నిస్తూవున్నట్టు మాకు స్ఫుటంగా గోచరించింది.

విస్మయమైన వాయువుకూడా స్తంభించిపోయింది. శ్వాసలు ఆగిపోయినాయి గదంతా గాఢమైన నిశ్శబ్దం అలుముకుంది.

కున్నితమైన మెరుపుతీగకమల్లె కదకిస్తూవున్న పెదమెల్లోంచి ఈ వాక్యం స్ఫుటంగా బయటబడింది. "నేను చనిపోయింతరువాత నా సమాధిముందు, మార్సలేసు" అన్న పాట పాడండి.

"మార్సలేసు" (ఫ్రాంస్ జాతీయగీతం) జీవితంలో మొట్టమొదటిసారి కళ్ళల్లో నీళ్ళు లేకుండా ఈమాటల్ని గంభీరంగా అతను ఉచ్చరించాడు.

అతని తుది కోరిక స్తంభించిన మాహృదయాలకి గాలమై తాకింది— గుండెలు చురుక్కుమన్నాయి— హృదయంలోని మంట వొక్కుమ్మడిగా అశ్రువులుగా బయటపడింది.

కృటికాలం తరువాత శాశ్వతమైన ముఖకళలతో అతను దివంగతుడైనాడు.

బలీయమైన, యవ్వనకంఠాలతో "మార్సలేసు" అన్న స్వేచ్ఛాగీతాన్ని పాడాము.

సముద్రపుహోరు మాపాటకు శృతివేసింది. గంభీరంగా మెరుస్తూవున్న అలలు, మారకపవని యిమిత్తున్న స్వాతంత్ర్యాయువుల్ని, ప్రాంసుకి— అతని మాతృదేశానికి— ... .

ఆ పాడుగాటి అలలకుమల్లే మా హృదయాలుకూడా బరువుకుపోయినాయి.

... స్మృతికాలం మా హృదయాల్లోని ... పోయింది. ఆ బాలకుడు— కుండేలులాంటి ఆ దుర్బలశరీరము— ఆ అతివున్నతమైన ఆత్మ—

ఆ మృత కళేబరం ముందు వినయంగా మోకరిల్లి, తలలువాల్చి, సైన్యపు దుస్తులతో మళ్ళీ ఆస్వేచ్ఛాగీతాన్ని పాడాము. మా కు పాటలు మమ్మల్ని నిరసంగా చూచాయి. కుపాకుల్లోని కత్తులు మాహృదయాల్ని చీలుస్తూవున్నట్టనిపించింది మాకు. ఆకోరంలో ఆ స్వేచ్ఛాగీతం మాహృదయాల్ని చీల్చి అలలు, అలలుగా ప్రవహించటం మొదలెట్టింది.

కవటబడుతూవున్న తోముకహస్తాలు ఆ నల్లని మృతకళేబర పేటికని సమాధిలోకి దిగలేకపోయాయి.

గొంతెత్తి ఉద్రేకంతో "మార్సలేసు" అన్న స్వేచ్ఛాగీతాన్ని కట్టిగా మళ్ళీపాడాము.

... and Publis... Ramakrishna ... the Gol...

రాష్ట్రీయ వార్తలు

ఖమ్మంవిద్యార్థి సంఘవార్షికోత్సవము.

నారాయణరావు సూబేదారుగారు అధ్యక్షతవహించుట

(గోలకొండ ప్రతినిధి)

ఖమ్మం ఆజాదు ౨౭.

శ్రీ జ్ఞానవిమ్మద్రోహి న్యాంధ్రభాషా విద్యార్థి సంఘ వార్షికోత్సవము వరంగలు సూబేదారులగు శ్రీనారాయణరావు గంగాఖేడ్కరు గారి యాధిపత్యమున సమావేశమైనది.

స్థానిక నాయకులగు శ్రీ కొవ్వలి రాజారాం సర్వదేవభట్ల రామకృష్ణయ్య, మాదిరాజు వేంకటేశ్వరరావు గారలు సూబేదారుగారికి ఘనమగు స్వాగతము నొసగిరి. సూబేదారు గారు హైస్కూలు పన్యాసమును స్వీకరించిరి.

వార్షికోత్సవము శ్రీ ఉషిపి వేంకటనారాయణాచార్యులు గారి ఆశీస్సులతో ప్రారంభమయ్యెను. అధ్యక్షులు తమ పదవిని స్వీకరించిన పిమ్మట మౌల్వీ సయ్యదు నాదిరలీ సా॥ మౌల్వీ అతావుల్లా హుసేని సా॥, పండిత జొన్నభట్ల వేంకట సుబ్రహ్మణ్యశాస్త్రి, మాదిరాజు లక్ష్మీకాంతరావు గారలు వివిధ విషయముల గూర్చి యుపన్యసించిరి.

అధ్యక్షులుపన్యసించుచు సంఘ అభివృద్ధిని ప్రశంసించిరి.

తరువాత చి సుశీలాబాయి (లాయిసు కంపెని యేజంటగు శ్రీరంగరావు గారి ౯ సంవత్సరముల బాలిక) వీణావాయిద్యము జరిగెను సంఘ పక్షమున ఈ బాలికకు రజితపతకము బహుమానము నొసగబడెను.

సంఘ సహాయమునకై స్థానిక వివిమాయిధిపతి నొసగిన ప్రదర్శనము వలన రు౪౫—౧౦—౦ లు లభించెను.

అనవసర నిర్బంధము.

(ఒక విలేఖరి)

నందిగామపర్తి ఆజాదు ౨౮

ఈ గ్రామము మహారాజాబహాదురు జాగీరులో చేరినది. ఈగ్రామపోలీసు జమేదారు, శ్రీ సీతారామశాస్త్రిగారి యింటిలోనుండు నప్పన్న అను ౨౨ సంll రముల యువతిని కలిపించి నిర్బంధములోనుంచిరి. గ్రామస్థులు ఆమెను జమానతుపై వదలుటకు వేడుకొనగా జమేదారు నిరాకరించెను. పోలీసుపటేలు ఇట్లు అనవసరముగా నిర్బంధమునందుంచుట అన్యాయమని తెలిపినను వినలేదు. ఈమెను పోలీసు జవానుకొలదియింటిలో ఆహారము పెట్టించెను.

ఈ విషయమై పోలీసు మొహతమీం గారికి దరఖాస్తు పంపుకొనగా వారు వెంటనే నప్పన్నను జమానతుపై వదలవలయుననియు, నిర్బంధమునందుంచుటకు కారణము తెలుపవలయుననియు జమేదారుకు ఆజ్ఞాపత్రిక పంపిరని తెలియుచున్నది.

వెట్టిచేయుటకై పోలీసు పటేలు బలవంతము.

హరిజననాయకుని పనివిన లేదనికొట్టుట.

(ఒక విలేఖరి) నల్లగొండ ౩౦

నల్లగొండ తాలూకాలో చేరిన ఉదుతపల్లి పోలీసుపటేలగు షేఖు ఇబ్రాహీం హరిజననాయకుడగు చంద్రయ్యకు కొట్టినందున గ్రామహరిజనులందరును-స్త్రీ, పురుష, శిశువులు, గతవారము నల్లగొండకువచ్చి అర్జీలు దాఖలు చేసినారు. వీరి విజ్ఞప్తిలో సుమారు ఏను సంవత్సరములనుండియు పటేలు తమను బాధించుచు వెట్టి నిగ్రహించుచున్నారనియు, వెట్టి ప్రతిఫలము నొసగరనియు, గత బుధవారమునాడు పటేలు నల్లగొండనుండి వచ్చి సరిగా వెట్టి చేయుటలేదని చంద్రయ్యను కొట్టి మిగత హరిజనులందరిని కొట్టుటకై మాలపల్లెపైకాగా ఊరువిడిచి ఆముదము చేనులలో రాత్రింతయు దాగియుండవలసి వచ్చినదనియు నివేదించుకొనిరి.

తాలూక్దారు సా॥, రహసీల్దారు సా॥కు అవసర చర్య గైకొనవలసినదిగా ఆజ్ఞాపించినారు.

గ్రంథాలయ స్థాపనము.

హైదరాబాదు ౩౦

గతవారమున బాకారములో ప్రజల విజ్ఞానాభివృద్ధికై ఒక గ్రంథాలయము, విశ్వనాథ గ్రంథాలయము, పేర స్థాపింపబడినది. స్థాపనోత్సవము, కృష్ణసాయి కటాక్ష్యన్యమునకు శ్రీ తిరుమల రంగనాథాచార్యులుగారి యాజమాన్యమున జరిగినది

అధ్యక్షులు గ్రంథాలయ ప్రాముఖ్యతను, ప్రాచ్యదేశ గ్రంథాలయాభివృద్ధిని సమగ్రముగా విశదపరచుచు బాకారము ప్రజలు అందరును అభివృద్ధినొంది సారస్వత విజ్ఞానము గాంచెదరని ఆశించిరి.

విశ్వనాథ దేవాలయాధికారిణి శ్రీమతి మాణుగుల బుచ్చమ్మగారు దేవాలయము ప్రక్కగదిలో గ్రంథాలయమునుంచుట కంగీకరించిరి

ప్రస్తుతము గ్రంథాలయమునకు గోలకొండ దక్కన్ రైర్య, జనవాణి, ఆంధ్రవారపత్రిక, హిందూస్థాన్ (హిందీ) రయ్యతు (ఉర్దూ) కఖ్లు (ఉర్దూ) పత్రికలు తెప్పింపబడుచున్నవి. (ఒక విలేఖరి)

యీనూతన వత్సరమును సంతోషకరముచేయుడు.

యీ సంవత్సరారంభమునందు నూతనోత్సాహముతో ప్రజాసేవ చేయుటకై సంకల్పించవలెను. ప్రతిమనిష్యుడు ప్రధానాశయము, తమ రాష్ట్రీయ వ్యాపార, పారిశ్రామిక సంస్థలను ప్రోత్సహించుటకై యుండవలయును. అటువంటి సమయములో, భాగ్యనగర్ నుండి ఎందుకు కొనరు? మీకు కావలసిన షర్టింగులు, షేర్వానీబట్టలు, అనేక రంగులలో సరసమైన ధరలకు దొరుకుతవే!

ఇదే ప్రతిరాష్ట్రీయ సోదరుడను చేయవలసిన సేవ.

వాస్తవముగా, పెద్ద భవనములు కట్టుటయందును, అందమైన మోటారులుంచుటయందును లేని ఆనందము, మీరు మీరాష్ట్రీయ పరిశ్రమాభివృద్ధికై పాటుపడుచు ప్రోత్సహించుట యందుగలదు.

భాగ్యనగర్ వీవింగు వర్క్సు
సుల్తాన్‌బజార్
హైదరాబాదు-దక్కన్

సూర్యాపేట ప్రజలబాధలు

పంటల నష్టమువలన ఆహారము దొరుకుటలేదు

(ఒక విలేఖరి)

సూర్యాపేట ఆజాదు ౨౮

వర్షాభావమువలన పైరులు చాలవరకు చెడిపోయినవి. క్రమముగ పంపవలసిన పంటలో సగము పంటయైనను పండలేదు

అనేక గ్రామములలో కొల ప్రాంతములవలన సుమారు రెండు వేలమంది కూలీలు కూలిని సంపాదించుకొని తిరిగి బెజవాడ ప్రాంతములకు వెడలి కొంత కాలము పూర్తియగుటచేతను కొరతలెక్కడను రెండు మాసముల గడువుండుటను, యితరపనులు దొరకకుండుటచే కష్టములను అనుభవించుచు తిరిగి స్వస్థలమునకు రావలసినవారైరి

వీరికి జీవనోపాధి లేకుండుటచే క్రమముగ లోకువచున్నారు

గోలకొండపత్రిక

ఈశ్వరనామ సం॥ర కార్తీక శు॥ ౫

సోమవారము

మహా మంత్రోప దేశము

పదునొకండవ సహావేశము

స్త్రీయ మహిళామతల్లుల విజ్ఞానాభివృద్ధికై కృషిసలుపుచున్న ... మహిళామహాసభ హైదరాబాదు ... జరుప్రబడ నున్నది. ... మాత్రముగా, ప్రజా ... నుండి పృథక్పృథముగా ... సేకముగా ... యున్నవి. ... అభ్యుదయ పథము ... మహాసభకు ప్రత్యేక ... వ్యక్తిగత కుటుంబము ... మనోభిలాషలు గుర్తెరింగి ... అభ్యుదయ పథము ...

... రాష్ట్రాభిమానము, ప్రజాశ్రేయోభిలాషిత్వము, పారిశ్రామిక ప్రోత్సాహము, దేశస్వాతంత్ర్యనాశక, పారతంత్ర్య ... వీరు వివరీకరించినట్లు దేశసౌభాగ్యమునకు మూలాధారమగు ... దేశీయుల ఆత్మబలిదానాలాపములు ... యున్నవి.

దారిద్ర్యము దుష్టసంహారమునకీ రాటము సుదర్శన చక్రము. నిరుద్యోగ నిర్మూలనమునకిది పాశుపతాస్త్రము. అన్న మోహామహచంద్రయను ... కన్నతల్లి. కాలు చేతలు కదలించి ... మానవ సముదాయమునకిది కల్పతరువు. ... సంరక్షణార్థము ...

దీనియందు నిబిడీకృతమైన శక్తి అపారము, అతీతము. ... [illegible]

[illegible]

తిరువాన్కూరులో విశ్వవిద్యాలయ స్థాపన

మహారాజుగారి విద్యాభిమానము

(గోలకొండ విలేఖరి)

[illegible]

స్పెయిన్‌లో యుద్ధమింకెన్నాళ్లు?

మహాదాశయాలతో ప్రారంభింపబడిన

ఈ యుద్ధపర్యవసాన మేమి?

[illegible]

బిటిషు సైనికులపై అరబ్బుల తుపాకులు పేల్చుట

[illegible]

హిట్లరు ప్రత్యేక ప్రతినిధి

[illegible]

షాంఘాయి కుత్తరమున జపాను సేనలు

[illegible]

బాధ్యతాయుతప్రభుత్వస్థాపనమే ప్రజల ఆదర్శము

ప్రభుత్వమువారు వెంటనే నిర్బంధ విధాన మాపివేయుట శ్రేయస్కరము

మైసూరు పౌరసత్వ స్వాతంత్ర్యసమితి అధ్యక్షుల పత్రికా ప్రకటన

("గోలకొండ" విలేఖరి) మైసూరు (టపా)

[illegible]

బహుమయాదంగు మతప్రబోధము

[illegible]

హిందువుల కపాయస్థితి యేర్పాటు

గోలకొండ ప్రతినిధి

[illegible]

TELEGRAM

(Nawab) Bahadur Yar Jung (Bahadur), in his Tablig tour of Bhir district, at Gevrai and Dhondarai assisted by Mr Abid Ali, Munsiff, Mr Bismilla Khan Police Inspector and staff with undue influence and misrepresentation (are) converting hundreds of Harijans

Muslim crowds from Pithan, Jalna, Bhir, Aurangabad, Ambar centered at Dhondarai. Swords and Jambias (are) used Hindus (of these places are) in danger (Their self) defence costs lives. The religious feelings of Hindus are affected Please arrange protection immediately

HINDUS OF GEVRAI

[illegible]

హైదరాబాదు ఆంధ్రజనసంఘము

[illegible]

భారతదేశ పంచవర్షక ప్రణాళిక

ప్రభుత్వం తనను జాతి ప్రతినిధిగా భావించాలి

సభ్యతా దేశంలో నూటికి యెనభైమంది విద్యావంతు లుండాలి

గ్రామాల్లో పంచాయతీప్రభుత్వాలు నెలకొల్పాలి

సర్. ఎం. విశ్వేశ్వరయ్య

"ప్రభుత్వం తనను జాతి ప్రతినిధిగా భావించాలి జాతి అభివృద్ధికి విద్య, వాణిజ్య, పరిశ్రమలు అభివృద్ధినొందడం ముఖ్యం సభ్యతకు, నాగరికతకు ఆలవాలమని ప్రకటించుకునే దేశంలో అధమం నూటికి యెనభైమంది విద్యావంతులు వుండితీరాలి

దేశంలో యంత్రములు, ఇతర పారిశ్రామిక వస్తువులు సిద్ధపరచే కర్మాగారాలు నెలకొల్పబడాలి విదేశాలనుండి దిగుమతి అయ్యే వస్తువులపై యెక్కువ సుంకం విధించి దిగుమతిని అరికట్టాలి.

గ్రామాల్లో పంచాయతీ ప్రభుత్వాలు స్థాపింపబడి గ్రామ బాధ్యత సంపూర్ణంగా వీరిపరం కావాలి

విశ్వ విద్యాలయాలు జాతీయ నిర్మాణ కార్యక్రమాన్నిగూర్చి విజ్ఞానాన్ని, సాహిత్యాన్ని సమకూర్చేభారం వహించాలి."

ఇవి సర్ ఎం విశ్వేశ్వరయ్యగారు భారతదేశ పంచవర్షక ప్రణాళికలో సూచించిన ముఖ్యాంశాలు

ఈ వ్యాసంలో హైదరాబాదు సంస్థానాన్ని గురించి వివరింపబడ్డ విషయాలు సంగ్రహింపబడ్డాయి పాఠకుల ఉపయోగం కోసం, ఆలోచన కోసం ఈ అంశాలను గ్రహించడం ముఖ్యమని మాభావం.

సస్ఫూరణ అభివృద్ధి నొందడానికి అవలంబించవలసిన విధానాల ముఖ్యాశయాలు మూడుభాగాలుగా వుంటాయి

౧ ప్రజలకు జీవనోపాధులను కల్పించడం

౨ జీవనోపాధి (ఉద్యోగము) ద్వారా ఉత్పత్తిని హెచ్చించి, ప్రజల ఆదాయాన్ని జీవితపరిమాణాన్ని పెంపొందింపచేయడం

3 జాతీయనిర్మాణానికి ఆరోగ్య, వైజ్ఞానిక, సుస్థిజాతి నెలకొనడానికి అనుకూలంగా వుండే విధానాలను అవలంబించడం

ఇందుకోసం, మొదట ప్రభుత్వం తనను జాతియప్రతినిధిగా భావించి, జాతిశ్రేయం తన గమ్యస్థానంగా యెంచుకోవాలనిపున్నది ఇప్పటివరకు జాతీయాభివృద్ధికి ముఖ్యమైన కొన్ని అంశాల్లో అశ్రద్ధచూపించి అందులో మొదటి అంశం విద్య రెండవది వాణిజ్యపరిశ్రమలు.

సభ్యతకు, నాగరికతకు, ప్రాపంచికవ్యవహారనిర్వహణానికి విద్య అన్నిటికంటె ముఖ్యమైన, అవసరమైన అంశము కాని ఇప్పటివరకు విద్యావ్యాసంగం చేయడానికి దేశమంతా విద్యావంతము చేయడానికి యేవిధమైన ప్రయత్నం చేయబడలేదు ఐదేండ్లకన్న ఎక్కువవయస్సుపున్న ప్రజల్లో నూటికి పదిమందిమాత్రం విద్యావంతులున్నారు

హైదరాబాదు సంస్థానంలో ఐదేండ్లకన్న ఎక్కువవయస్సువున్న వ్యక్తుల్లో నూటికి అయిదుగురుమాత్రం విద్యావంతులున్నారు, బ్రిటిషుఇండియా అన్ని రాష్ట్రాల్లోనూ, ముఖ్యదేశీయ సంస్థానాలన్నిటిలోనూ ఈసంస్థానం గర్భస్థానంలోనున్నది

తిరువాన్కూరు సంస్థానం అగ్రస్థానంవహించింది ఇక్కడనూటికి నలుభైమందివిద్యావంతులున్నారు బరోడాలో నూటికి ముప్పైనాలుగుమంది, మైసూరులోపద్దెనిమిది విద్యావంతులున్నారు. హైదరాబాదు విద్యాహీనతకు ఇంతకంటె తార్కాణం మరోటివుండదు

సభ్యతకు నాగరికతకు ఆలవాలమనిప్రకటించుకునే దేశంలో అధమం నూటికి ఎనభైమంది విద్యావంతు లుండవలెను

వ్యాపార, సాంకేతికవిద్య హిందూదేశంలో మొత్తంమీద శూన్యమనే చెప్పవొచ్చు

హైదరాబాదు సంస్థానంలో అయిదేండ్లకంటె తక్కువవయస్సు పిల్లలు (౨౨,౭౬,౨౯౧) మందివున్నారు అంటేమొత్తం జనాభాలో నూటికి పదియేడుగురున్నారన్నమాట అయినా చిన్నపిల్లలవిద్య, శిక్షణకు యెక్కడా యేవిధమైన వ్యవస్థలేదు

సౌరధర్మాన్ని గుర్తించడానికి సంపూరణ కార్యాలను వ్యాపార నైతిక జాతీయనిర్మాణానికి అవసరపరిజ్ఞానం కలిగించు కోడానికి మూలంగావుండే విద్యగరపడటములేదు ఒకవేళ కొన్నినిబంధనలతో గ్రామబాలురవిద్యాప్రధాన బాధ్యత గ్రామీయులవశంచేసే ఇట్లయితే కార్యనిర్వహణంలో పొల్యతకలగడముకాకుండ, అనేయంతోందరగా సిద్ధిస్తుంది

విశ్వవిద్యాలయాల్లో యాంత్రిక, విద్యుచ్ఛక్తి పారిశ్రామిక విద్యాశిక్షణ నొసగేయేర్పాట్లు చేయవలసివుంటుంది

వాణిజ్యపరిశ్రమలు

భారతదేశం ఉత్పత్తిలో వాణిజ్యఉత్పత్తి నూటికి పదహారని అంచనావేయబడింది

హైదరాబాదు సంస్థానంలో వాణిజ్యఉత్పత్తి నూటికి అయిదుమాత్రమే. ఇందుకు భిన్నంగా ఇంగ్లాండులో నూటికి డెబ్బైయేడు, అమెరికాలో నూటికి ౭౫ భాగాలు వాణిజ్య ఉత్పత్తివున్నది

దేశంలో యంత్రములు, ఇతరపారిశ్రామిక వస్తువులు సిద్ధపరచే కర్మాగారములు స్థాపింపవలసిన అవసరం అధికంగాకలదు ఇందుకోసం రాష్ట్రీయప్రభుత్వాలు పరస్పరంగా వొడంబడికలుచేసుకోని, ప్రతిరాష్ట్రంలోనూ వివిధపారిశ్రామిక సామగ్రిని సిద్ధపరచడానికి ఒకటిరెండు పెద్దపెద్ద పారిశ్రామిక కర్మాగారాలను నెలకొల్పి వీని నిర్వహణబాధ్యతను ప్రభుత్వం స్వయంగా వహించవలెను ఈసూచనను ఆచరణలో పెట్టేటిపో మూడు, నాలుగేండ్లలో పారిశ్రామిక సామగ్రిని సిద్ధపరచే కర్మాగారములు స్థిరపడును ఈవిధంగా పారిశ్రామిక కర్మాగారాలు వివిధరాష్ట్రాల్లోస్థాపింపబడడంవల్ల ఏకొక్కరాష్ట్రం పైనాయెక్కువభారం పడదు

ఒకవేళ హైదరాబాదు సంస్థానం ఈసూచనను ఆచరణలోకితెస్తే చాల లాభం చేకూరుతుంది బ్రిటిషుఇండియాయందువలెనే ఇక్కడకూడా వేర్వేరు ప్రాంతాలు (సూబాలు) కలవు ప్రతి ప్రాంతంలో వొకటిరెండుకర్మాగారాలు సులభంగా స్థాపించటానికి వీలవుతుంది.

భారతదేశంలో ఎక్కువతక్కువ లోహములను ఉత్పత్తిచేయవలెను అవశ్యకత ఎక్కువగాకలదు వీనికలసిన యంత్రములను, ఇంజనులను, రైల్వే ఇంజనులను సిద్ధపరచవలయును మిల్లుయంత్రములను, మోటారుబండ్లను నిర్మింపవలయును వాయువిమానములను, ఓడలను వ్యవసాయిక పరికరములను తయారుచేయవలయును

తరువాత ఈపెద్దపెద్ద యంత్రాగారములవల్లనే పారిశ్రామిక యుత్పత్తికి అవసరపరికరములను, వస్తువులను తయారు అగును అంగాగృహపరిశ్రమలకు పరికరములు ముడివస్తువులు దేశాభివృద్ధి, శ్రేయస్సుకావాలని కోరితే పెద్దకార్ఖానాలు, గృహపరిశ్రమల అభివృద్ధికి కృషికలపడం విధి

అభివృద్ధిమార్గాలు

భావి పదేండ్ల ఆర్థికప్రణాళిక సంపూర్ణంగా ఫలించవలెనంటె అధమం అయిదు అర్బుదాల రూపాయలు అవసరమైవుంటాయి ఒకవేళ ఋణం సంపాదించి దాన్ని జాగ్రత్తగా అన్ని పరిశ్రమలపై సమానంగా విభజిస్తే ప్రతియేడు అధమం అయిదు అర్బుదాల రూపాయల సామగ్రి తయారు కావచ్చును

విదేశాలనుండి చౌకధరలకు దిగుమతిఅయ్యే వస్తువులపై యెక్కువసుంకం విధించడమువలన అరికట్టవలయును దేశపు తల దేశీయ వస్తువులతోనే పండించుకొనవలయును మనదేశంలో వేలకొలది వ్యక్తులు నిరాహారులై, నిరుద్యోగులై కృశిస్తున్నా, మనదేశపు ముడివస్తువులు విదేశాలకెగుమతి చేయడి మళ్లీ అవి వస్తురూపకముగదిగుమతి చేయబడటం, వాన్ని మనంకొనడం అరిష్టదాయకమైన పద్ధతి ఈ విధానాన్ని ఆచరణలో పెట్టడానికి స్థిరంగా టారిఫుబోర్డు యేర్పడవలయును ఈబోర్డుతీర్మానములను, సూచనలను అంగీకరించడం ప్రభుత్వంతనవిధిగా భావించవలయును

గ్రామములలో పంచాయతీప్రభుత్వం నెలకొల్పవలయును దీనికి గ్రామవాసులు అధ్యక్షుణ్ని యెన్నుకోవలయును వీరే గ్రామ రక్షణ, మరియితర సాంఘికాల బాధ్యతను వహించవలయును ఈపంచాయతి సంఘాలు నిర్మాణ కార్యక్రమమును అనగా వ్యవసాయ, వాణిజ్య పారిశ్రామిక, ఆరోగ్య, విద్యాభివృద్ధులనుగూర్చి ఉపసంఘాలను స్థాపించవలయును

విశ్వవిద్యాలయాలు, జాతీయ నిర్మాణ కార్యక్రమాన్నిగూర్చి విజ్ఞానాన్ని సాహిత్యాన్ని సంపాదించి [illegible]

ను ఇతరదేశాల్లో అభివృద్ధి యేవిధంగా జరుగుతున్నదీ ఆదేశాల్లో యేయేనూతన పరిశోధనలూ, సాధనలూ అగుచున్నవీ దేశ జనసామాన్యానికి విదితపరచవలెను భారత విశ్వ విద్యాలయాలు కార్యక్రమ విజ్ఞానసూత్రాన్ని ఆచరణలోపెట్టి విద్యార్థుల జాతీయుల కష్టం, ధనం వృథాకాకుండ కాపాడవలెను

ఇన్నిటికంటె ముఖ్యంగా ఉత్పత్తి, ఆర్థిక, వ్యాపార, ట్రాన్స్పోర్టు విద్యుచ్ఛక్తి, మరియితర సమస్యలకు సంబంధించిన అంతర్జాతీయ అంకెలను దేశీయులకు విదితపరచవలసిన అవసరం ఎంతోకలదు

ఆదాయం వృద్ధికావడానికి

భారతదేశ మాండలిక జనాభా ౧౯౩౧ సం॥ర జనపరిగణన నివేదిక ప్రకారంపదకొండు పదిలక్షలు కలదు

హైదరాబాదు సంస్థాన మాండలిక జనాభా తొమ్మిది లక్షలకంటె కొంచెం మించివున్నది ప్రతిజిల్లా మొత్తం ఆదాయం,సంవత్సరానికి వ్యక్తికి అరువై రూపాయిల చొప్పున ఆరుకోట్ల రూపాయాలవుతుంది. పది సంవత్సరముల లోగా ఈ ఆదాయాన్ని తొమ్మిదికోట్ల వరకు వృద్ధిచేయవలయునని ఈ ప్రణాళికఉద్దేశ్యం

పంచవార్షిక ప్రణాళిక సిద్ధపంచే సమయంలో ప్రతి జిల్లాలోనూ యెంత ఉత్పత్తికావలెనని సూచింపబడియుందో అది వివరమైన ప్రణాళిక (ఒక ప్రత్యేక షెడ్యూలు స్వరూపముగా) జతపరచవలయును ఉత్పత్తిని హెచ్చించేబాధ్యత స్థానిక వాసులపైనవే మోపవలయును తమ కార్యక్రమమును పరిమార్చేందుకు వారు స్వయముగా వొక వ్యవస్థాపకుని యెన్నుకోవలయును ప్రభుత్వం, వీరికి అవసరసలహాలను సూచించేఅందుకు, వ్యవస్థాపకులకు సహాయంచేసే అందుకు ఇద్దరుముగ్గురు నిపుణులను నియమించవలయును

వాస్తవిక సంస్థాన చిత్రములు

బ్రిటిషు ప్రభుత్వము సంస్థానాధీశ్వరుల నిరంకుశత్వసాయమున దేశమందోచుటకే సంస్థానము లను ఫెడరేషనుయందు చేర్చుచున్నది

వివాదాస్పద విషయములందు యొడంబడికలు పరమోంటు ఆధిపత్యమున కనుకూలము యన్వయింపబడుచున్నవి

నేటి పాలనాపద్ధతులు సాంఘిక, ఆర్థిక క్రమములు భావిప్రజాసత్త్కాసనమునందు సంస్థానముల ప్రవేశమును అడ్డగించి తీరును

కె. టి. షా.

౧

భారతదేశీయ సంస్థానములకమస్యగహనవిషయము నేను వానియందలి ప్రభుత్వపద్ధతులు యేర్పడియున్న రాజకీయనిర్మాణములు, సాంఘిక క్రమపద్ధతులన్నియూ భారతదేశమందేర్పడయున్న యే ప్రజాసత్తాక శాసన పునర్నిర్మాణ రూపమునందైనను ఇవి చేరవీలులేనిస్థితియందుగలవు ప్రజాసత్తముతో అనుకూలింపజాలవు సాంఘిక న్యాయాదర్శములతో, ఆర్థికపునరోద్ధరణముతో సరిపడవు అఖిలభారత ఫెడరల్ పద్ధతియందేర్పడనున్న సంస్థానములందలి రాజకీయ,న్యాయఆర్థికవిషయములుగమనార్హములు వర్తమాన పరిపాలనా బోధములతో సంస్థానముల ప్రవేశము భారతదేశపు ప్రజాసత్తా ఫెడరేషనుయందరయోచనీయముగానుండగలదు ఈవిషయమునందు సంస్థానప్రజలకు కోరవిష్ట

టకనుమతిలేదు, సంస్థానముల యీనిరంకుశ జమీందారీ మాలికత్వముల సాయమున బ్రిటిషుస్వామ్యైకత్వము భారతదేశమును దోచి దానిపైసంపూర్ణాధిపత్యము కలిగించుకొనుటయే సంస్థానములను ఫెడరేషనులో చేర్చుముఖ్యకారణము అఖిలభారత ఫెడరేషను సంస్థానములనువదలజాలను వీనిరేగోలిస్థానమువీనిని భ్రంశించజాలదు; దేశమునందంతటను యినిరాష్ట్రీయప్రదేశములవలన అవరింపబడిన దీవులుగాగలవు రాజకీయముగా, ఆర్థికముగా విని బహిష్కరణ మనాలోచితమగుటంతేకాక సమరత్వ భారతనిర్మాణ మసంభవము ఇంతేగాదు, సోదర ప్రాంతీయులను సంస్థానములందలి తమదేశీయులను తమనుండి వేరుపరచుట కిష్టపడకుండుటయేగాక సంస్థానములందలి నేటి జమీందారీపద్ధతులు అభివృద్ధిపద్ధతులు యుద్ధగించివేయును

సంస్థానములను అఖిలభారత ఫెడరేషను నుండి వదలకుండుటయు ఫెడరేషనును తమకొరకే సృజించిన యున్నస్థితి యుండున్నటుల వానిని చేర్చ వీలులేకుండుటయు, దీనివలన సంస్థానప్రజలకు మాత్రమేగాక యితర భారత ప్రాంతములందలి ప్రజల కన్యాయము జరుగును అదిసెడువిషయము లే యీసమస్యా రహస్యమునకు

తమ నిరంకుశాధికారమును అంగీకరించి, తమయధికారములకు లోటు కలిగించకున్నచో తాము ఫెడరేషనుయందు చేరెదమని సంస్థానాధిపతులు పట్టు ద్రిబట్టిరి, అనగా వారు స్థానిక —సామంత— చక్రవర్తులుగా నుండెదరు, వారియొడంబడికలు, సంధిపత్రములు లాంఛనీయములుగా, పూర్వరీతిగా నుండి తీరవలెనట! ఇంతేగాదు అఖిల భారతవిషయములందు వారికి జోక్యముకలిగించుకొను అధికారముండును దీనివలన కొంతవరకు భారతదేశమంతయు వీరి శాసనాధికారమునకు, జమీందారీ పోకడలకు లొంగియుండనవసరమగును భారతీయులందరు సంస్థానప్రజలుకూడ యీనాటికను సంపూర్ణముగా యేకీభవముగా నిరాకరించిరి వీరుక్రమము దీనిని వీరువహింపజాలరు అనగా దీనివేప్రజాసత్తాక భారత శాసనస్వామ్యము వదలుకొనుటయేగాక, ప్రజలు వీని రంకుశత్వము, జమీందారీత్వము నిర్మూలించుటకేలాటి శాసనబద్ధమార్గము అందుబాటులో నుండకపోవుట నిశ్చయము

నేడు వాస్తవిక ఫెడరేషను విషయములో యువముండుటకు అనుకూలముచున్న ప్రజాసత్తామూలాధారము బ్రిటిషు భారతీయరాష్ట్రముల కంటుకొనిన భారత సంస్థానములు దీనియందు [illegible]

ములు స్వతంత్రములనియూ అంతరంగిక స్వతంత్రములందు సామ్రాజ్యాధిపత్యము గలవనియు అనుకొనుచున్నవి ఇది నేడు రాష్ట్రములకు గలవని యనుకొనబడు అధికారములకన్న మించియున్నది కాని వీనియందలి గొప్పసంస్థానములు చిన్నరాష్ట్రముల వలనుబడికన్న అధమములవచ్చును కొందరిగొప్పగా చాటుకొనవడు యొడంబడికలు బ్రిటిషుఅధిపత్యము, తమచే అంగీకరింపబడి నిర్ణయింపబడిన సంస్థానాధీశ్వరులమధ్య జరిగినవిగాగలవనువిషయము జరిపియుండు మరొకటినది అంగీకారము బడిసిన యీయొడంబడికలు వహితము కాలానుసారము వివరణయందు, అన్వయములందు మార్పు చెందినవి ఒడంబడికలానికిమాత్రమే యిది యుపయోగపడుచున్నవి ఈరూపములో అడ్డము చిన్నప్పటివిపరమోంటు-సార్వ- అధిపత్యమునకనుకూలించునటుల యన్వయింపబడినవి,వదలికేయుబడినవి యుద్ధరివృత్తివివాదాస్పదమైన యీ పరమోంటు అధిపత్యము వివాదమందొకపక్షముగను చివర నిర్ణయాధికారము గలిగినదిగా యేర్పడినది. దీనికి అపీలులేదు నిర్ణయము పంచాయతీద్వారా జరుగుటసంభవము సంస్థానముల ప్రభువుల సత్వముల సంరక్షించుట యొడంబడికలుల యుపయోగపడజాలవు భారతజాతీయత్వపు యొత్తిడివలన బ్రిటిషుప్రభుత్వము సంస్థానములను తనకండగా నుండుటకు యీటివలనే అయొడంబడికల సార్వభౌమత్వమును గమనించుచు ప్రజాసత్త నిరాకరణమునకు వీనిని అడ్డంకులుగా పెట్టుకొనుచున్నది కాని యీసంధిపత్రములే బ్రిటిషు అధికారములకు, వరదములకు యేవిధియందైనను అడ్డుపడజాలవు; ప్రజాసత్తాపాదకభాగాతీయదేశీకత్వమునకుయడ్డంకులుగా నుపయోగములగుచుండుటచే బ్రిటిషుప్రభుత్వము మిళితంచినవిరాకరణమునకునయొడంబడికసత్వముల బలముండినను, సంస్థానాధీశులు ఫెడరేషనుయందు మారుమాటాడక చేరవలసినదే

ఒకకత్తెమొ లేక మరి పూర్వమో స్వప్రసాదమునకై పరస్పరాంగీకారముగా యీయొడంబడికలుజరిగినవనుటయుటలేదు.ప్రపంచమునందానాటి నుండి నేటివరకు నేక మార్పులు జరిగినవి భారతదేశమునందు సహితము, సామ్రాజ్యముటుచేయుచ్చను, అంతరంగిక విషయములందనేక మార్పులు జరిగినవి ఒడంబడికలు సంపూర్ణముగా వాడుకయందలి లేదు బ్రిటిషుప్రభుత్వ మభిలషించు చుండులచేతనే నేటివరకిది నిలువగలిగినది బ్రిటిషుప్రభుత్వపు ఆధిపత్యమునకప్పు వానియందేలాటి క్షీణయు లేదు అనపాయము వానినుండి ద్రోసిన యుదియంతమైపోవుట నిశ్చయము సంస్థానప్రజలు వీనిని, సంస్థానాధిపతులు నిలువయుంచుకొనినవిరంకుశాధికారములను, జమీందారీ మార్గములను విరోధించుచున్నారు నేడు వీరు నానాటికభివృద్ధి గాంచుచున్న పట్టుదలతో ప్రజాసత్త, బాధ్యతాయుతప్రభుత్వమును కోరుచున్నారు. సమీపసంబంధములుగల బ్రిటిషుయిండియాప్రజల నాశాపూరిత క్షేత్రములతో దిలకించుచున్నారు వీరు తమ భావి రాజకీయ ఆర్థిక బాంధవ్యములను వారిలో చేకూరుటకభిలషించుచున్నారు సంస్థానప్రజలలో జేరు పనియుందుభారము నానుమాత్ర ముక్తైనను కనుపించుటలేదు

వర్తమాన పరిస్థితులనుండి, అభివృద్ధినుండి బ్రిటిషు భారతమును, స్వదేశ సంస్థానములను రాజకీయముగా ప్రత్యేకత్వము కలిగి వేరువేరుగా దలచు టవివేకము ఏసంస్థానముగాని వేరుగానుండుట కనుకూలించునంతవైశాల్యము, ప్రత్యేకత్వము, భూగోళదృష్టితోనైనను, కలిగిలేవు సంస్థానములందు తాండవమాడుచున్న నిరంకుశత్వము, ప్రబలియున్న సాంఘిక మూఢాచారములు వర్తమాన పరిస్థితుల కనుకూలించనందున ఒహుకాలమువరకు వీనికి యునికియేర్పడియుండునని యనుకొనుటసంభవము గాగలదు

ఇటీవల సంస్థానాధిపతులలో కొందరికి ఫెడరేషనునుండి విముఖులుగా నుండుభారము యేర్పడినది అనేకమార్గములచే చేరగనుండుట కభిలషించుటగాదు నేడిడ ఒకంగీకరము, నేడు భారతీయు లందరభివృద్ధి నొందుచున్న ప్రజాసత్తాభిలాష, జాతీయత్వమునుండి వీలు కొంత దూరముగానుండుట కభిలషించుట గావచ్చును నూతనశాసనమువలన కలిగినలుకూలములతో వీలగునంతవరకు ఫెడరేషను ప్రవేశమందింక సౌకర్యములు కలిగించుకొనుటకే సంస్థానాధిపతుల, బ్రిటిషు ప్రభుత్వముల మధ్య జరుగుచున్న యుత్తరప్రత్యుత్తరముల ముఖ్యభావము ఫెడరేషను భావమునకు కొంతముకలుగనుండ వీలగునంతవరకు బ్రిటిషువారికు అభిమతముల నిర్వాహణముకే ప్రయత్నించుటగలదు భారతదేశమునందు బ్రిటిషుపాలనమునకు దోహదమొనగుటు సంస్థానాధిపతుల ముఖ్యపాత్రవహించవలయును భారతీయకర్తవ్యము, భారతజాతీయ, ఆర్థిక అభివృద్ధియందములతో యీ సంస్థానాధిపతులు, బ్రిటిషుప్రభుత్వముల మధ్య వ్యాపారము జరుగుచున్నది.

క్షామముల నుండి

ఖుష్కీ-సేద్యమును సంరక్షించు మార్గములు

వ్యవసాయశాఖవారి పరిశోధనలు

౧

ఉపోద్ఘాతము

ఖుష్కీ-సేద్యమనగా కొద్దివర్షముతోను, పొలములలో పంటలను జయప్రదముగ పండించుట. ఉదాహరణార్థము ఒక పొండుజొన్నలు పంటలో ఉత్పాదించుటకు సుమారు ౫౦౦ పౌండులనీరు అవసరముగను, ఒకపౌండు గడ్డి పండించుటకు అంతే ర్షము చాలును. ఇది ఆశ్చర్యముగ నుండవచ్చును కాని నిజము ఒకఎకరములో ౫౦౦ పౌండుల ధాన్యము వచ్చు సామాన్యమైనపైరుకు ౮౪ అంగుళముల వర్షము చాలునని లెక్కవేసి కనుగొనినారు. కాని వర్షరూపమునపడు జలమునంత భూమిలో నిలువయుంచి మొక్కలకు వాడుకొనుటకు వ్యవసాయమందు ఇంతవరకు తెలిసిన పద్ధతి ఏదియును లేదు. కురిసినవర్షములో సగము కంటె ఎక్కువయే లేక సగమో ఆవిరిరూపమునకో, కొట్టుకొనిపోయియో ముణుకొల్య లలో పోయియో వ్యర్థమగుచున్నది కాబట్టి శాస్త్రదృష్టితో గానవో, సామాన్యమైన జొన్నపంటవేయుటకు సుమారు ౯ అంగుళము అవర్షము చాలును. కాని ఇట్లు ౯ అంగుళముల వర్షముపడినను, అనేక సంవత్సరములలో కొంతియో అంతయో పైరు నష్టమగుచుండుట వాస్తవమేయును. ఈనష్టమునకు కారణము కురిసిన వర్షము మొత్తము కొద్దిగనుండుటగాక, అంతయు అది సమానముగ కురియుచుండుటయును, పొలిమంత కురియకుండుటయును అని చెప్పవలెను.

వర్షపతనము

బొంబాయిరాష్ట్రములోని దక్షిణ ప్రాంతములందును, హైదరాబాదు సంస్థానమునను [illegible]

[illegible]

—సరిపడు [illegible]

కరవులు

[illegible]

పశురోగములు. నివారణోపాయములు.

మన ప్రాంత మందలేక స్థలములలో కొద్దిమా పంటకర్వరము పొందునని పశువులకు వ్యాధులు [illegible]

ఆలిపోయిన [illegible]

ఉక్కరిపండ్లు పూర్వోపాయములు గమనింపవలెను [illegible]

[illegible]

మ. ఘ. వ. నైజాంస్టేటు రైల్వే

వరంగల్-రామప్ప యాత్ర

10 నవంబరు 1937 బుధవారము

చూడతగిన దృశ్యములు

1. సహస్రస్తంభ మంటపము	4. అజాంజాహీ మిల్లు
2. వరంగల్ జైలు పరిశ్రమలు	5. రామప్ప చెరువు
3. వరంగల్ కోట	6. రామప్ప దేవాలయము

టిక్కెట్లు [illegible] యివ్వబడును. మిసేల్లకొరకు తొందరపడు. 11 నవంబరు 1937 మంగళవారమునాడు, ఉదయము ఉపాహారము, భోజనము, ఫలహారము, సాయంకాలము తేనీరు, మిదుభోజనము. ఏర్పాటు చేయబడును. రోజాయుండువారలకు ప్రత్యేక సౌకర్యములు.

యితర వివరములకు

చీఫ్ కమర్షియల్ మేనేజరు

(ప్రకటనకర్త)

[illegible]

ప్రకటన

మహమ్మద్ ఖలీల్ బేగ్ బారిస్టర్ ఎట్లా మీర్ మహబూబ్ అలీ హైకోర్టువకీలు దారుల్ ఖజా హైదరాబాదుచే నియమింపబడ్డ కమిషన్ వక్ల ప్రకటన

వరంగల్ జిల్లా మానుకోట సుబేదారీ మహల్లాలో పెద్దమసీదుకు నయన్న రెండు పెంకటిండ్లు, చిన్నమసీదువెనుక గున్న 10 పెంకుటిండ్లు నాలుగు మడిగెలకేలము

1347 ఫ, దై ౯ సరియగు 1956 హి రంజాన్ 8, స॥ 1937 నవంబరు 12 తేది శుక్రవారము నాడు పగలు 10 గంటలకు 2 పెంకుటిండ్లు దిగువ హద్దులుగలవి, పూర్వప్రతిజ్ఞా పోలీసు మొహతెమిం ఆగ మాల్య హైకుల్ చెక్ఖాలాగారికి చెందినవి సిబారాహరాజా చేయబడును ఆనాడే పామంత్రము 3 గంటలకు 10 యిండ్లు 4 మడిగెలు హర్రాజా చేయబడును, యీయిండ్లు ప్రభుత్వ కార్యాలయముల సమీపములో యుండుటవల్ల కావలసినవారికిది మంచిసమయము తిరిగి యిట్టివని లభించడము దుస్తరము వివరమైన ప్రకటన వేరె ప్రకటింపబడినది

హద్దులు

పడమట పెద్దమసీదుసడక	దక్షిణము
తూర్పు ఖాళీప్రదేశము	సుబేదారీ మహల్లా రాజబాట
ఉత్తరము సర్కస్తావీధి	

కాలమాన నివేదిక

—౨౩ అక్టోబరుతో అంతమగువారమునందు రాష్ట్రముయొక్క కాలమాన మిట్లుండెను

బీడు, ఉస్మానాబాదు, బీదరు జిల్లాలలో మెదకు, నల్లగొండ, ఔరంగాబాద, పర్భణి, గుల్బర్గా, ప్రాంతములలో సర్వసామాన్యముగా, ఇతర ప్రాంతములందు చినుకులు మాత్రము కురిసెను రాయపురము (ఔరంగాబాదు)నందు ౪-౧౨ మాహాపురము (గుల్బర్గా) నందు ౦-౧ అంగుళముల వర్షముండెను రాష్ట్రమునందు దామాషా సగటు భాగముండెను ఔరంగాబాద, బీదరు నందు తప్ప వర్షఋతువు ఆరంభమునుండి అన్ని జిల్లాలలో మామూలుకు తక్కువగానుండెను. ఔరంగాబాదయందు ౫౧, గుల్బర్గాయందు ౫౯ డిగ్రీలవేడిమి యున్నది.

పైరులు. పంటలు

చెరకు చక్కగాగలదు భూసాగుకోతలు తీవ్రముగా జరుగుచున్నవి కాని ఔరంగాబాదు పర్భణిలందు మాత్రము చినుకులవలన కొంత కష్టమేర్పడినది మహబూబునగరము, గుల్బర్గా, ౦ యం మాత్రమందలి పైరులకు నీటిఅవసరముగలదు. మెదకుప్రాంతమందు వర్షములవలన ఆకుపైరులకు కొంతనష్టము కలిగినది కొన్ని ప్రాంతములందు [illegible] వరంగలు, మెదకునందు వరిపైరులకు వర్షాభావమువలన నష్టముపాటిల్లినది కరీంనగరం, నిజామాబాదునందలి వరిపైరులకు నీటిఅవసరము చాలాగలదు. కొన్నిప్రాంతములందు [illegible] బీడునందు పైరు కలకలలాడుచున్నది రాయచూరునందు నీటిచలువ అవసరమూగలదు

నీరు. మేత

నీరు పుష్కలముగాగలదు మహబూబునగరమునందు మేతకరవుగలదు ఆంధ్రప్రాంత మందలి ౫ జిల్లాలలో, మహారాష్ట్రమందలి జిల్లాలలో పశువ్యాధిగలదు

ధాన్యము. ధరలు

ధాన్యము	౧ రూపాయికి సేరులు
గోధుమలు	౬॥
బియ్యము	౭
జొన్నలు	౧౩॥

వర్ష వివరము

హైదరాబాదు నగరము	
అత్రాపుబల్దా	౦— ౩ అం
వరంగలు	౦— ౨ ,,
కరీంనగరము	౦—౧౪ ,,
ఆదిలాబాద	౦— ౬ ,,
మెదకు	౦—౯—౨ ,,
నిజామాబాద	౦—౧౫ ,,
బాగాత్	
మహబూబునగరం	౦—౨౪ ,,
నల్లగొండ	౦—౩౬ ,,
ఔరంగాబాదు	౧—౪౬ ,,
బీడు	౧—౧౪ ,,
నాందేడు	౦—౨౬ ,,
పర్భణి	౦—౩౯ ,,
గుల్బర్గా	౦—౬౪ ,,
ఉస్మానాబాదు	౦—౭౩ ,,
రాయచూరు	
బీదరు	౦—౬౧ ,,
రాష్ట్రమునందు దామాషాగా	౦—౪౩ ,,

"వందే మాతర"మను గీతమును గూర్చి కాంగ్రెసు కార్యకారిణీ సంఘ నిర్ణయము

నేటివరకును సాధారణముగా, నిరభ్యంతరముగా జాతీయ గీతముగ ఉపయోగించ బడుచున్న "వందేమాతరం"ను గూర్చి నవరాసు శాసనసభలో లాంగ్ అను మహమ్మదీయ సభ్యుని ఆక్షేపణ ఫలితముగా దేశమంతటను ఇది జాతీయ గీతముగ పాడవచ్చునా? యను చర్చ యుద్భవించినది. తుదకిది కాంగ్రెసు కార్యకారిణీ సంఘమువారి విచారణకకు తీసికొనిపోబడినది.

కలకత్తాలో కాంగ్రెసు కార్యకారిణీసంఘము ఈసమస్యనుగూర్చి రవీంద్రనాథ టాగూరుగారితో ఆలోచించి తమ నిర్ణయమును ఒక దీర్ఘమైన ప్రకటన రూపముగ ప్రకటించినారు. ఆప్రకటనలో "వందేమాతరం" గీతము పుట్టు పూర్వోత్తరములు గ్రహించుచు మొదటి రెండు చరణములును చిరకాలముగా జాతీయాభిమానముతో కలిసియున్నవే. నిర్దుష్టములైన లాలిత్యమును అనుభవించుచున్నప్పుడు ఉపయోగించబడుచు, జాతీయ జీవనములోను, స్వాతంత్ర్యోద్యమములోను నిత్యసంబంధముగల ఒకభాగమైనదిగనుక, దానివిమనము గౌరవించుట ధర్మమని తీర్మానించబడినది. గీతములోని ఆభాగమంతు ఎవరికి గాని యేమియు ఆక్షేపించదగినదిలేదని పరిష్కరింపబడినది.

"గీతములోని తక్కినభాగము ప్రసిద్ధము గాదు. దానిని ఎప్పుడును పాడుటలేదు. ఆభాగమందు కొన్ని విషయములు భారతదేశమందలి ఇతర మతములవారికి అంత అనుగుణముగ నుండకపోవచ్చును."

గీతములో కొన్నిభాగముల విషయమై మహమ్మదీయుల ఆక్షేపణకు సమాధానమీయుచును, ఒకానొక నవలలో దీనికి కలిగిన ప్రాముఖ్యముకంటె, జాతీయ జీవనములో క్రమక్రమముగ అది వాటుకొని పోవుటచే వచ్చిన ప్రాముఖ్యతయే ఎక్కువ గుర్తించదగినదని కార్యకారిణీ సంఘమువారు తెలుపుచున్నారు.

అన్నిఅంశములను పర్యాలోచించిన తరువాత జాతీయ సమావేశములలో "వందేమాతరం" గీతమును పాడునప్పుడెల్ల మొదటిరెండు చరణములనుమాత్రమే పాడవచ్చుననియు, సమావేశకులు కిష్టమున్నచో ఆక్షేపణలేని మరియేగీతమునుగాని "వందేమాతరం" పాటతోకలిపిగాని, లేక దానికిబదులుగా గాని పాడుటకు అవకాశముండవలెననియు ఈ సంఘమువారు (కార్యకారిణీసంఘము) సూచించుచున్నారు.

ఈగీతము మొదట బంకించంద్ర చటర్జీగారి "ఆనందమఠము"అను నవలలో ఉపయోగించబడినది. కాని బంకించంద్రుని జీవిత చరిత్రము చూడగా, ఆగీతము నవల రచించబడుటకు పూర్వమే రచించబడినట్లు తెలియుచున్నది. తర్వాత నవల రచించబడినప్పుడు ఆగీతము అందులో చేర్చుకొనబడెను! కాబట్టి ఆగీతము నవలలో ఒక భాగముగ గాక, ప్రత్యేకగీతముగ భావించవలెను. దీనిని మొదట డాక్టరు రవీంద్రనాథ టాగూరుగారు సంగీతములో చేర్చిరి.

౧౯౦౫లో ఈపాటను,"వందేమాతరం" అను రెండు పదములను బ్రిటిషువారు రాజద్రోహము పురికొల్పునట్టిదిగ భావించి, దౌర్జన్యము చేసియు, భయపెట్టియు అణగద్రొక్కజూచిరి.

సుప్రసిద్ధ బెంగాలు రాష్ట్రీయ మహాసభ ౧౯౦౬ ఏప్రిలులో ఏ. రసూల్ గారి అధ్యక్షతన బారిసాలులో జరిగినప్పుడు పోలీసులు పశువులను కొట్టినట్లు లాఠీలతో ప్రతినిధులను, వాలంటీరులను కొట్టి వీరలు ధరించియుండిన "వందేమాతరం"పట్టాలను బలాత్కారముగ లాగుకొనిరి. కొందరు ప్రతినిధులు దెబ్బలు తినుచు "వందేమాతరం" నాదములతోనే మూర్ఛిల్లిరి.

గత ౩౦ ఏండ్లలోను, దేశమంతటను "వందేమాతరం" నాదముతో మనకెయును ఎంతెంతో త్యాగమును చేసి, కష్టపడినవారలు ఎందరెందరో ఉన్నారు. ఆపదమును ఉచ్ఛరించుచు స్త్రీ పురుషులు ప్రాణములను వదలుటకునూడ వెనుకాడలేదు. ఈవిధముగ ఈపదము బ్రిటిషుసామ్రాజ్య కాంక్షాతత్వమునెడ ప్రతిఘటనకు చిహ్నముగ ఏర్పడినది. "వందేమాతరం"పదము జనులను పురికొల్పు బీజాక్షర జపమైనది. ఆ పదములు జాతీయ స్వాతంత్ర్యపు పోరాటమునకు స్మారకములైనవి.

క్రమముగా ఈ గీతముయొక్క మొదటి రెండు చరణముల ఉపయోగము ఇతర రాష్ట్రములలో వ్యాపించెను. జాతీయోద్యమములో దానికొకస్థాన మేర్పడసాగెను.

"ఈ గీతమెన్నడును భారతదేశములో ఏ తెగవారికిగాని, వర్గమువారికిగాని సవాలుగా మాత్రము పాడబడలేదు వారికి ఆగ్రహము కలిగించునట్టిదనిగాని భావించబడలేదు.

ఈ గీతములో ముప్పదికోట్ల భారతదేశీయులని చెప్పబడి యుండుటచే ఈపాట అందరికిని అన్వయించునదైయున్నది. ఏదిఎట్లున్నను, ఈపాటగాని,మరి యేపాటగాని కాంగ్రెసుచే భారత దేశమునకిది జాతీయ గీతముగ పాడబడలేదు.దానికి జాతీయోద్యమమందు ప్రత్యేకప్రాముఖ్యత నాడుకలో ఏర్పడినది.

ఇట్లు "వందేమాతరం"గీతమునకు జాతీయోద్యమమందు ఏర్పడిన ప్రాముఖ్యతనుగూర్చి సంశయమేమియు లేకున్నను ఇతర గీతములను గూర్చి ఇదేమాట చెప్పవీలులేదు. ప్రజలే తమకిష్టమువచ్చిన గీతములను తాము పాడుకొనుచుండిరి వాటిలో నిరాక్షేపములైన వాటిని ప్రమాణికముగ నిర్ణయించుట చాల కాలమునుండి అవసరమైయుండుటచే ఇప్పుడు, అపనికై మౌలానా అబుల్ కలాం అజాద్, పండిత జవహర్లాలు నెహ్రూ, సుభాష్ చంద్రబోసు, ఆచార్య నరేంద్రదేవు గారలు సభ్యులుగగల ఒక కమిటీ నియోగించబడినది. జాతీయ గీతములను సులువుగా అర్థమగు హిందూస్థానీభాషలో ఉత్సాహము పురికొల్పునవిగను, ఉత్తేజకరమునగను మందువాటిని పంపినచో, కమిటీవారు డాక్టరు రవీంద్రనాథ టాగూరుగారి సలహాతో ఉత్తమమైనవాటిని కొన్నింటిని ఏర్పరచి కార్యకారిణీ సంఘమువారికి సిఫారసు చేయగలరు.

కాంగ్రెసు కార్యవర్గ సభ

ఆమోదింపబడిన ముఖ్య తీర్మానములు

ఫెడరేషను ప్రతిఘటన

కాంగ్రెసు కార్యనిర్వాహకవర్గము సమావేశమునందు ఫెడరేషను శాసనముగూర్చి తీవ్రముగ అసమ్మతి ప్రకటించుచు అంగీకరింపబడిన తీర్మానమునందు "ఫెడరేషను యేర్పడుటకు భాంతి కాంగ్రెసు సంఘమువారింతమాత్రమును సమ్మతింపరు ఫెడరేషను నేర్పనుచో ప్రస్తుత ప్రభుత్వమునకుగ, సామ్రాజ్యవాదులకును బలముకలుగును. కావున ఇది యేర్పడకుండుటకు రాష్ట్రము, మండల, తాలూకా, గ్రామ కాంగ్రెసు సంఘములును, ఏడురాష్ట్రములలోను కాంగ్రెసు మంత్రులును, ప్రజలును సర్వశక్తులను వినియోగించవలెను. శాసనసభలలో విరుద్ధ తీర్మానము ఆమోదించుచు, తమరాష్ట్రములలో ఫెడరేషను స్థాపించరాదని రాష్ట్రీయ ప్రభుత్వములను, బ్రిటిషుప్రభుత్వమును కోరవలెను. అని కోరబడెను.

అల్పసంఖ్యాకుల హక్కులు

అల్పసంఖ్యాకులహక్కుల రక్షణ కాంగ్రెసు ముఖ్యకర్తవ్యము. వీరు అభివృద్ధి గాంచి భారతజాతీయ ఆర్థిక, రాజకీయ, సారస్వత జీవనమునందు సంపూర్ణ భాగస్వాములుగానుండు అవకాశము నొసగవలయును. కరాచీ కాంగ్రెసు మహాసభలో ప్రధానహక్కులు, సాంఘిక పరిష్కార తీర్మానమును కాంగ్రెసువారు బద్ధులై ప్రకటించుచున్నారు" అను తీర్మానము ఆమోదించబడెను.

పదవుల స్వీకరణము

ఢిల్లీలో ౧౭-౩-౩౭ నాడు అఖిలభారత కాంగ్రెసు కార్యనిర్వాహకసభలో ఆమోదింపబడినతీర్మానము పునః ఆమోదింపబడెను.

తిలకు నిధి

తిలకు స్వరాజ్యనిధిలో ౧౦-౧౧-౩౭ నాటికి రు ౪౩౩౩౪ లు మాత్రము కాంగ్రెసుసంఘమువారియొద్దనుండెను. మిగత మొత్తములు మొదటినిర్ణయము ననుసరించి ఆయాసంఘము లకొసగబడెను. కావున యామొత్తము యందుననుండి కాంగ్రెసునిధులో మరలపరచుటకు అంగీకరింపబడెను.

జాంజిబారుభారతీయులు

జాంజిబారులో భారతీయుల వర్తకాయితములకు చట్టముల వలనవిరోధము నివృత్తివిధానపరిస్థితులను ప్రతిఘటించుచున్నవారికి సానుభూతి తెలుపుచు, ఈచట్టములను రద్దుపరచునగకును తేటయును జాంజిబారు అరంగముల కొనసాగవలెనని ప్రకటించబడెను.

"వందేమాతరం" భారతీయులు

వందేమాతరగీతమునుగూర్చి మొదటిరెండు చరణములమాత్రము చదువవలయునని తీర్మానించబడినది అంతేకాక దీనికి బదులుగా వేరు దీనితోపాటుగాని మరేదేనిగీతము పాడవచ్చునని నిర్ణయింపబడినది. ఈ గీతముల గూర్చి విచారించుటకు పండిత జవహరలాలు నెహ్రూ, సుభాషుచంద్రబోసు, మౌలానా అబుల్ కలాం అజాదు, నరేంద్రదేవు గారలతో గూడిన ఉపసంఘమొకటి నేర్పాటుచేయబడినది.

ప్రత్యేకంగా దైవ దుస్థితి

ప్రపంచమునందు అశాంతి నెక్కువ కల్పించుటచే భయాందోళనగుచున్నదనియు, అమెరికా ప్రత్యేకంగా కాలమునందు భారతదేశప్రతినిధులు ఉత్సాహవంతములగుటచే భారతదేశ మిల్లుదారులు విదేశ వస్త్రబహిష్కరణకు నమ్మవలెనని తీర్మానింపబడెను. జమ్నాలాలు బజాజు, భూలాభాయిదేశాయి, శంకరలాల్ బ్యాంకరు గారలతో గూడిన యొక ఉపసంఘము ఈవిషయమును పరిశీలించి అవసరమగునటుల నొనరించుటకై నియమించబడెను.

పాలస్తీను విభజన

పాలస్తీనా విభజన అంగీకరింపరాదనియు, అరబులను అణచివేయుచున్న బ్రిటిషు ప్రభుత్వవిధానమును తీవ్రముగా గర్హించుచు, స్వాతంత్ర్యమునకై పోరాడుచున్న అరబులకు సానుభూతి చూపించుచు తీర్మానమామోదించబడెను.

రాజకీయ ఖైదీలు

రాజకీయనిర్బంధితులను వెంటనే విడుదల చేయవలయుననియు, మన్నింపరాదు, అండమాను, జాతిహీనులలోని నిర్బంధములను వెంటనే ఉపసంహరించుకొనవలయుననియు తీర్మానింపబడెను.

ఈతీర్మానములన్నియు అఖిలభారత కాంగ్రెసు సంఘమునందు ప్రతిపాదింపబడును.

చీనాయెడ సానుభూతి

జపానువారు చీనాయందు గావించుచున్న ఘోర కృత్యములను కాంగ్రెసుకార్యవర్గము నిరసనభావమును ప్రకటించుచు చీనావారి స్వాతంత్ర్యపోరాటమునకు, అంతఃసహకారమునకు అభినందనములొసగుచు, తీర్మానము నాపాదించిరి. ఈతీర్మానమునందు వారి స్వాతంత్ర్యముయొక్క మనసునందు భారతీయుల సానుభూతి కలదనియును, వీరిమెక సానుభూతి కనబరచుటకుగాను భారతీయులు జపాను వస్తువులను బహిష్కరించవలయునని కోరిరి.

ప్రవాస భారతీయులు

భారతదేశమునకు రాకుండ నిషేధింపబడి విదేశములందు ప్రవాసిత్వ మనుభవించుచున్న వీరేంద్రనాథ ఛటోపాధ్యాయ, డాక్టరు శ్రీతారకనాథ దాసు, డా. హేంద్రప్రసాదు, పాండురంగ ఖానోజీ, భాయిభాయి, సర్దారు అజితుసింగ్, హాఫిజ్ అబేదుల్లా, హాఫిజ్ అబ్దుల్లాఖాన్, ఆజాదు కారణ నాథదాసు, ఖాన్ అబ్దుల్ గఫారుఖాన్ ప్రభృతులపైగల నిషేధములను వెంటనే రద్దుపరచవలయునని భారతప్రభుత్వమును కోరుచు తీర్మానమంగీకరించబడెను.

మండలి విభజన

బీహారు, ముజఫరుమండలములు ఢిల్లీ కాంగ్రెసు రాష్ట్రమునుండి విడదీసి ప్రత్యేకరాష్ట్రమునందు చేర్పవలయుననియు, అట్లే నిబంధనలలో మార్పు గావించవలయునని తీర్మానింపబడెను.

The only Leading National Bi-weekly of the whole Andhra Desa

GOLKONDA PATRIKA is The best medium for all traders and dealers — Advertise at once

గోలకొండపత్రిక

Golkonda Patrika

PUBLISHED ON EVERY MONDAY AND THURSDAY

GOLKONDA PATRIKA is The only popular voice of 7,000,000 Andhras of THE NIZAM'S DOMINIONS

Volume 12 — HYDERABAD - DECCAN — Noaday 8 St November 1937 — Number 50

ధహూర్ సంస్థానములో అరెస్టులు; సోదాలు

జాతీయ పతాకము లాగివేయబడుట

శ్రీ సత్యాగ్రహ మవలంబించి నిరశనవ్రత మాచరించుట

"సంస్థానమునందు తిరిగిచేరము దేవుడా"యని ప్రజలు ఘోషించుట

[illegible]

నావనగరు మైసూరు ననుకరించుట

పోలీసువారి అక్రమ చర్యలు

యువకుల షనో నిశ్చయము

[illegible]

పోలీసు అన్యాయ దౌర్జన్యములు

[illegible]

బొమ్మల ప్రదర్శనము

[illegible]

"రుద్రమదేవి"

[illegible]

జపాను ఆక్షేపణముల ఫలితములు

[illegible]

ఆగమనము

[illegible]

విదేశీయుల్లపై క్రొత్త సుంకము

[illegible]

టర్కీలో యూదు లుండరాదు

[illegible]

చీనావిశ్వవిద్యాపీఠములు, విద్యాసంస్థల సర్వనాశనము

[illegible]

సంఘర్షణ

[illegible]

జపాను ఆదర్శములు

[illegible]

రాజ్యాంగ సంస్కరణశాఖ కార్యదర్శి రాజీనామా

[illegible]

సంస్థానాధీశుని హత్య

[illegible]

ప్రాథమిక విద్యావ్యాప్తికై కృషి

[illegible]

[illegible] కోలాహలము

[illegible]

బీహారు ప్రభుత్వ ఆహ్వానము

[illegible]

జర్మనీ పోలెండు నవీన సంబంధము

[illegible]

క్యాబినెటు నిర్మాణమునకు మరొక ప్రయత్నము

[illegible]

బ్రిటనువారి ఆక్షేపణ

[illegible]

Printed and published by ... Ramakrishna ... at the Golkonda Power Press Hyderabad, Editor K. Balakrishna Reddy